
శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY

For Private Circulation Only

**ఈ సంచికలోని అంశాలు**

మాస్టర్‌గారి పర్యటనలు . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 1-4
ప్రకటనలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 5
జోనల్ కార్యక్రమములు . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 6-9
కాంతికేంద్రం . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 10



## మాస్టర్‌గారి పర్యటనలు

### రుద్రాపూర్ మరియు హల్‌ద్వాని

మాస్టర్ జనవరి 16వ తేదీన మురాదాబాద్ మీదుగా ఢిల్లీ నుండి దట్టమైన పొగమంచుతో నిండిన వాతావరణములో రోడ్డు మార్గం ద్వారా రుద్రాపూర్ చేరుకున్నారు. చేరిన వెంటనే సత్సంగమును నిర్వహించారు.

17వ తేదీ ఉదయం వారు సత్సంగం నిర్వహించి బ్రేక్‌ఫాస్ట్ తదుపరి, హల్‌ద్వానీలో ఈమధ్యకాలంలో ఆశ్రమ భవంతి మరియు అభ్యాసీ కాలనీ కొరకై సేకరించిన స్థలాన్ని సందర్శించుటకై బయలుదేరారు. హల్‌ద్వాని పట్టణ కేంద్రం నుండి సుమారు 5 కి.మీ. దూరంలో 2.25 ఎకరముల ఆశ్రమ స్థలంతో కలదు. 'సహజపురం' అభ్యాసీల కాలనీ కొరకై 6.5 ఎకరముల స్థలంలో ప్రణాళిక వేయబడింది. మాస్టర్ ప్రసాదాన్ని నివేదించి భూమిపూజ రాతిని ప్రతిష్టించి, సుమారు 300 మంది అభ్యాసీలతో సత్సంగమును నిర్వహించారు. వారికి అత్యంతావశ్యకమైన విశ్రాంతిని తీసుకొనుటకై సరస్సు ప్రక్కన కాటేజ్ గల నౌకుచియాతల్‌కు బయలుదేరారు. మరుసటి రోజు ఉదయం మాస్టర్ బడలిక తీరి కనిపించారు. గమ్యంలో చివరి మజిలీ సత్‌కోల్‌కు బయలుదేరడానికి సిద్ధమయ్యారు. స్థానిక అభ్యాసీలను స్వల్ప వ్యవధిగల సిట్టింగ్‌ను ఇచ్చిన తరువాత మాస్టర్ సత్కోల్‌కు బయలుదేరి అక్కడకు ఉదయం 11 గంటలకల్లా చేరుకున్నారు.



### సత్కోల్

పర్వత ప్రాంత కేంద్రాల నుండి అభ్యాసీలు తమ ప్రియతముని రాకకై హిమాలయాల అత్యద్భుతమైన దృశ్యంతో కలసి స్వాగతం పలుకుటకై ఎదురుచూస్తు ఉన్నారు.మాస్టర్ ఆరోజు మిగతా సమయాన్ని కాటేజ్‌లో పనిచేసుకుంటూ గడిపారు. వారు ఎంతో ఉల్లాసభరితంగా ఉన్నారు.

19వ తేదీ ధ్యానమందిరంలో ఉదయం 7 గంటలకు సత్సంగమును నిర్వహించి దినమంతా కాటేజ్‌లో అవిశ్రాంతముగా పనిచేస్తు ఉన్నారు.



20వ తేదీ, వసంతపంచమి. మాస్టర్ ఉదయాన్నే నిద్రలేచి, గతరాత్రి పంటినొప్పి బాధ ఉన్నప్పటికీ మంత్రముగ్ధమైన వారి సహజధోరణిలో మాట్లాడుతూ ఉత్సాహంగా ఉన్నారు. వారు సత్సంగము కొరకై ఉదయం 6.45 ని॥లకు ధ్యానమందిరానికి చేరుకున్నారు. ఆ ఉదయం 7 గంటలకు అక్కడనుండి అందరూ ప్రయాణమై వెళ్ళవలసి ఉన్నందున సమయానికి అందరూ సత్సంగమునకు కూర్చున్నారు. దాదాపు 700 మంది హాజరయ్యారని సత్కోల్‌లో మొదటిసారిగా ఇదే అధిక సంఖ్య అని మాస్టర్ అన్నారు. వారు రెండు వివాహాలు జరిపారు. మాస్టర్ కాటేజ్ ఎదురుగా పిక్నిక్‌లంచ్ ఏర్పాటుచేయగా వారు అభ్యాసీలతో కొంత సమయాన్ని గడిపారు. అంతటా పండుగ వాతావరణము అలుముకుంది. ఆకాశం నిర్మలమై సూర్యుని కాంతివంతమైన కిరణాలు ఆ చల్లటి వాతావరణంలో ఆవశ్యకమైన వెచ్చదనాన్ని అందచేసాయి. ఆ కొండల చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి వచ్చిన అభ్యాసీలు మాస్టర్‌ను కలుసుకున్నారు. వారిని కలవడానికై గోపీశ్వర్ వంటి సుదూర ప్రాంతాలనుండి వచ్చిన అభ్యాసీలు మొదటిసారిగా మాస్టర్‌ను కలుసుకోవడం చూస్తే హృదయాన్ని తాకినట్లయింది.



సంభాషణలలోని కొన్ని ఆణిముత్యాలు :

"నా దృష్టిలో విశ్వాసమన్నా, ధైర్యమన్నా, సహనమన్నా అన్నీ ఒక్కటే. విశ్వాసం దివ్యమైనది. శిష్యుడు ఎలాగైనా తప్పక వస్తాడన్న విశ్వాసంతో గురువు నిరీక్షిస్తూంటాడు. ధైర్యానికి తానున్నానన్న స్పృహ ఉండదు. ఒక తల్లి బిడ్డకు బాగోలేదని రాత్రిపూట కూడా బయటకు వెళ్ళిందంటే, అదే ధైర్యం, దానికి తన స్పృహ ఉండదు. ప్రేమ వలననే ఆ ధైర్యం వస్తుంది."


మాస్టర్ కాటేజ్, జైపూర్


జైపూర్‌లో చర్చిస్తూ...


అల్వార్‌నందు ధ్యానమందిరాన్ని ఆవిష్కరిస్తూ...


అల్వార్...


జబల్‌పూర్

"నా పట్ల ఏమి జరుగుతున్నా, దానిని సంతోషముగా అంగీకరించాలి. ఆయన నాతో, నాలో ఉన్నప్పుడు నాకు జరుగకూడనిదేదీ జరగటానికి వీల్లేదు. నాకు ఏది జరిగినా, మంచైనా, చెడైనా, అది నా మేలు కొరకే."

21 ఉదయం మాస్టర్ మొరాదాబాద్‌కు బయలుదేరి ముందుగా కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని 7.30 ని॥లకు రుద్రాపూర్ నుండి బయలుదేరారు. మర్నాడు వారు ఢిల్లీకి బయలుదేరి గుర్‌గావ్‌లోని జోనల్ ఆశ్రమానికి చేరుకుని అలసటతో కూడిన ప్రయాణం తదుపరి అక్కడ విశ్రాంతి తీసుకున్నారు. సో॥ అజయ్‌భట్టర్ సాయంత్రం సత్సంగమును సుమారు 750 మంది అభ్యాసీలతో నిర్వహించారు. 24వ తేదీ ఉదయం మాస్టర్ సుమారు 2500 మంది అభ్యాసీలకు సత్సంగమును నిర్వహించారు.

## జైపూర్

జనవరి 24వ తేదీన మాస్టర్ జైపూర్ చేరుకున్నారు. గుర్‌గావ్ నుండి అలసటతో కూడిన రోడ్డు ప్రయాణం చేసినప్పటికీ వారు ఉత్తేజముగా కనిపించారు. వారు ఆశ్రమానికి చేరుకోగానే అధిక సంఖ్యలోని అభ్యాసీలు స్వాగతం పలికారు. కాటేజి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున మాస్టర్ సో॥ సుధీర్ నివాసంలో బస చేసారు. రాజస్థాన్ మరియు గుజరాత్ రాష్ట్రాలనుండి సుమారు 2,900 మంది అభ్యాసీలు అక్కడ సమీకృతులవ్వగా వాతావరణమంతా ప్రేమతో స్పందించింది. 25వ తేదీ ఉదయం మాస్టర్ నిర్వహించిన సత్సంగం అనంతరం భజనలు ఆలాపన జరిగింది. వారు ఆశ్రమ నిర్మాణ పనులను పర్యవేక్షించి, రోజులో అభ్యాసీలను ఎందరినో కలుసుకుని, ప్రతిపాదనలనెన్నింటినో ఆమోదించడం జరిగింది. 26వ తేదీన మాస్టర్ ఆశ్రమంలో సాయంత్రం సత్సంగమును నిర్వహించారు. బడలికగా ఉన్నప్పటికీ తరచూ బయటకు వచ్చి అభ్యాసీలను కలుసుకున్నారు. 22 ఉదయం వారు సత్సంగము నిర్వహించిన తదుపరి సో॥ నీహారిక కవితాగానం పఠించారు. సంభాషణల నడుమ ఎవరైనా ఏదేని ప్రాజెక్టును చేపట్టే ముందుగా నిర్ణయించే ముందుగా ప్రయోజనమును, సాధ్యాసాధ్యాలను, ఆచరణయోగ్యతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. 28 ఉదయం మాస్టర్ అల్వార్‌కు బయలుదేరారు.

## అల్వార్

మాస్టర్ ఆశ్రమ భవన ప్రారంభానికై అల్వార్‌నందు ఆగారు. దాదాపు 500 మంది అభ్యాసీలు హర్షాతిరేకంతో వారికి అభినందనలు తెలియచేసారు. ఆశ్రమం దక్షిణ గేటు వద్ద ప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరించి, వెనువెంటనే రిబ్బన్ కత్తిరించి ధ్యానమందిరంలోనికి ప్రవేశించారు. మాస్టర్ దాదాపు 50 నిమిషాల వరకూ సత్సంగమును నిర్వహించి, అభ్యాసీలు ఎందరో తనను కలుసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ఆశ్రమ స్థలం వద్ద అర్థగంటకు పైగా ఉన్నారు. భోజనానంతరం విశ్రాంతి తీసుకుని ఢిల్లీకి కారులో బయలుదేరారు. మరల తాను వారి వద్దకు విచ్చేస్తానని అల్వార్ అభ్యాసీలకు హామీ ఇచ్చారు.

## జబల్‌పూర్

జనవరి 30వ తేది మాస్టర్ ఢిల్లీ మీదుగా జబల్‌పూర్‌కు విమానంలో బయలుదేరారు. వారు బసచేయు ప్రాంతానికి సమీపిస్తుండగా రోడ్డు కిరుప్రక్కలా సుమారు 2000మంది అభ్యాసీలు వారికి స్వాగతం పలికారు.

31వ తేదీ (మధ్యప్రదేశ్) నాడు జోనల్ ఆశ్రమ ప్రారంభోత్సవంలో మూడు రోజుల బసంత్ ఉత్సవం ప్రారంభమైనది. ధ్యానమందిరం బ్రిటిష్‌వారి ప్రాచ్య శైలిని పోలి ఉన్న ఆర్కిటెక్చర్‌తో నిర్మితమై తాను చదువుకున్న క్రీస్ట్ చర్చ్ స్కూల్‌ను మాస్టరుగారికి గుర్తుకు తెచ్చింది. ఉదయం 7.30 ని॥లకు ప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి అత్యద్భుతమైన ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. అభ్యాసీలు మాస్టర్ ధ్యానమందిరంలోనికి అడుగిడి ఆసీనులైనంత వరకూ వేచియున్నారు. సత్సంగము తదుపరి హృదయానికి హత్తుకునే భజనలు ఆలపింపబడ్డాయి. తరువాత వారు పరిసరాలంతటా కారులో తిరిగారు.

చల్లనైన టెంట్‌లో అసౌకర్యంగా ఉన్నప్పటికీ అభ్యాసీలు ఆనందములో, ఆశీస్సులను అందుకున్నామన్న భావనలో ఉన్నారు. వాతావరణము దివ్యత్వమనే ఒక సరోవరము వలే ఉంది. చిన్న కంఫర్ట్ డార్మిటరీ, బుక్‌స్టాల్, లైబ్రరీ మరియు చిల్డ్రన్స్ సెంటర్‌లతో వసతి సదుపాయాలు మరియు ఏర్పాట్లు చక్కగా ఉన్నాయి.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్







జబల్‌పూర్

ఫిబ్రవరి 2వ తేదీన మాస్టర్ ధ్యానమందిరానికి విచ్చేయు సమయానికి అభ్యాసీలు అందరూ కూర్చుని ఉండడం చూచి వారెంతో ఆనందించారు. వీలైనంత త్వరగా అందరూ కూర్చోవలసింది అంటూ తన చేతి గడియారం వంక చూసి నవ్వుతూ “ఖానే కీ టేబుల్ పర్ ఆప్ కితనీ దేర్ వెయిట్ కర్ సక్‌తే హో, అరే భాయ్ జల్దీ సే ఖానా దీజీయే, యహా భీ ఐసీ హై, హమ్ అబ్ రుక్ నహీ సక్‌తే, షురూ కర్‌నా హీ హోగా” (భోజనానికి కూర్చున్న తరువాత ఎవరైనా ఆహారం కొరకై ఎంతసేపు వేచియుండగలరు? ఇక్కడ ఇది కూడా అటువంటిదే. ఇప్పుడు నేను కూడా వేచియుండలేను, నేను మొదలుపెట్టవలసిందే అన్నారు) సత్సంగం తరువాత సో॥ అజయ్ మాట్లాడుతూ సాధనను తప్పనిసరిగా క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకత గూర్చి, లక్ష్యంపై ఎల్లప్పుడూ దృష్టి కేంద్రీకృతం చేయాలని, భండారా సమయాలలో మాస్టర్‌ద్వారా ఇవ్వబడిన స్థితిని సంరక్షించాలంటూ విస్పష్టతతో మాట్లాడారు. మాస్టర్ గారిచ్చిన నూతన సంవత్సర సందేశం గూర్చి అభ్యాసీలకు గుర్తు చేస్తూ వారందరి హృదయాలలో లక్ష్యం కొరకై త్వరపడాలనే భావనను సృష్టించుకోవాలని ప్రేరేపించారు.

మాస్టర్ సాయంత్రం సత్సంగం నిర్వహించి ఇచ్చిన ప్రసంగంలో ఇలా అన్నారు “శిష్యుడు అంటే క్రమశిక్షణతో మెలిగేవాడు. అతని శిరస్సు కాదు, హృదయం క్రమశిక్షణతో మెలగవలెనని అంటుంది కాబట్టి క్రమశిక్షణతో ఉంటాడు. అతడు భయపడడు, ప్రేమిస్తాడు. కాబట్టి అతడు క్రమశిక్షణతో ఉంటాడు. అన్నింటికన్నా క్రమశిక్షణ ఒక్కటే మార్గంలో తన చివరివరకూ అది తనను విజయవంతంగా కొనిపోగలదని అతడు తెలుసుకున్నందున క్రమశిక్షణతో మెలగుతాడు.”

దాదాపు 3800 అభ్యాసీలు మరియు 300 మంది పిల్లలు ఈ బసంత్ ఉత్సవంలో పాల్గొన్నారు.

### నాగ్‌పూర్

3వ తేది ఉదయం మాస్టర్ నాగర్‌పూర్‌కు రోడ్డు మార్గం ద్వారా ప్రయాణ మయ్యారు. తన కొరకై ఎదురుచూస్తున్న సుమారు 300 మంది అభ్యాసీల కొరకై మార్గమధ్యంలో సియోనీ వద్ద ఆగారు. మాస్టర్ ఎండలో కూర్చుని అక్కడ ఉన్న వారందరితో, ప్రత్యేకంగా పిల్లలతో ముచ్చటించారు.

భోజనానంతరం నాగర్‌పూర్‌కు బయలుదేరి, పట్టణానికి 12 కి.మీ. దూరంలోని ఆశ్రమానికి నేరుగా వెళ్ళాలని నిర్ణయించారు. అక్కడ సుమారు 1200 మంది అభ్యాసీలు తమ ప్రియతమ గురువర్యులను చూచి ఆహ్లాదముతో ఆశ్చర్య చకితులైనారు. ఆరున్నర గంటల బడలికతో కూడిన ప్రయాణం తదుపరి కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని సత్సంగం నిర్వహణకై ధ్యానమందిరానికి నడిచారు. సత్సంగం తరువాత వారు స్వల్ప నిడివి గల సాంస్కృతిక కార్యక్రమమును చూడడానికై అక్కడనే ఉన్నారు. ఆశ్రమంలో భోజనానంతరం రాత్రి బసకై ఒక అభ్యాసీ నివాసానికి వెళ్ళారు.

4వ తేదీ ఉదయం ఆశ్రమానికి ప్రక్కనున్న హౌసింగ్ కాలనీ పత్రాలను అందచేసారు. “ఆత్మ ప్రయాణం” అనే ఒక రమణీయమైన నృత్యం ప్రదర్శించడం జరిగింది.

మాస్టర్ బసచేసిన ఇల్లు దాదాపు వంద సంవత్సరాల పూర్వపు కట్టడమై జబల్‌పూర్‌లో వారి ఇంటిని పోలి ఉంది. పూర్వకాలంలో ప్రజలు విశాల దృక్పథంతో ఉండేవారు. అందుచే వారు పెద్దవైన ఇండ్లు నిర్మించేవారు. ఈ రోజులలో మన సంకుచిత మనస్సులతో మన ఇండ్లు కూడా కుదించుకు పోయాయి. నాగ్‌పూర్‌కు ఎంతోకాలం నుండి ఎదురుచూస్తున్న మాస్టర్‌గారి రాక కేంద్రం ఎదుగుదలకు తప్పక దోహదకారి కాగలదు. వారు కోల్‌కతకు సాయంత్రం 5.40 ని॥లకు విమానంలో బయలుదేరారు.

### కోల్‌కత

ఫిబ్రవరి 4వ తేదీ ఉల్లాసభరితమైన ఎందరో అభ్యాసీలు కోల్‌కత ఎయిర్‌పోర్ట్‌లో మాస్టర్ రాకకై వేచి యున్నారు. మాస్టర్ రాత్రి 7.20 ని॥లకు 100 మంది అభ్యాసీలు వెంటరాగా (వారిలో 90కి పైగా విదేశీ అభ్యాసీలు ఉన్నారు) నేరుగా ఆశ్రమానికి వెళ్ళారు. 5వ తేదీ ఉదయం మాస్టర్ సత్సంగం నిర్వహించగా సుమారు 800 మంది అభ్యాసీలు హాజరైనారు.

ఫిబ్రవరి 6వ తేదీ సత్సంగం తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని సో॥ ఎన్. ప్రకాష్ మరియు సో॥ పాట్రిక్ నిర్వహించారు. ఇది ఒక అద్భుతమైన మరియు అవగాహనతో కూడిన అనుభవమంటూ, మాస్టర్‌గారి సాన్నిధ్యాన్ని సదస్సు చివరివరకూ అనుభూతి చెందారు. కిచెన్ వలంటీర్లు మాస్టర్‌ను ఆశ్రమ భోజనశాలలో రాత్రి భోజనానికై ఆహ్వానించగా మాస్టర్ ఎంతో ఆదరంతో అంగీకరించి ఆ సాయంత్రం అభ్యాసీలతో కలిసి భోజనం చేసారు.

ఫిబ్రవరి 7వ తేదీ సత్సంగ ప్రారంభానికి ముందుగా మాస్టర్ ప్రసంగిస్తూ మరోమారు క్రమశిక్షణ ప్రాధాన్యతను విస్పష్టీకరించారు. సత్సంగము ఎంతో ముఖ్యమైనది కానీ దానికన్నా ప్రతీదినం చేయవలసిన సాధన మరింత

నాగ్‌పూర్



కోల్‌కత












శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

ముఖ్యమైనదనీ, దానిని ఎట్టి పరిస్థితులలోనూ వదలరాదని అన్నారు. అన్ని పరిస్థితులలోనూ వాటికి పాటించవలసిన విధంగా దశనియమాలను కూడా మన దైనందిన జీవనంలో మిళితం చేయవలసిన ఆవశ్యకతను వారు తెలియచేసారు. ఆధ్యాత్మిక మరియు భౌతిక జీవనాల నడుమ ఊహించుకొనుటపై స్పష్టమైన విచక్షణను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని ప్రేరేపించారు. చాలామంది, వారికి ప్రతికూలంగా ఏదేని జరిగినపుడు మిషన్‌ను వీడి వెళుతుంటారు. ఇది జరుగరాదు. ఎందుకంటే, మన ప్రాపంచిక జీవనంలో సుఖదుఃఖాలతో కలిపి ఎదురయ్యే అనుభవాలు ఎటువంటివైనా సరే అవి కేవలం మన సంస్కారాల కారణమే.

సత్సంగం తరువాత సోదరి అపర్ణాఘోష్ కొన్ని భజనలను ఆలపించారు. తదుపరి మాస్టర్ సో॥ అజయ్‌భట్టర్ ఇంటికి వెళ్ళి రానున్న మూడురోజులు వారి ఇంటనే గడిపారు. ఆ సమయంలో మాస్టర్ అభ్యాసీలను కలుసుకోవడం, కార్యనిర్వాహక పనులను సమీక్షిస్తూ, మరియు సిట్టింగ్‌లను ఇవ్వడం చేసారు. 10వ తేదీ ఉదయం మాస్టర్ చెన్నైకు విమానంలో బయలుదేరారు.



## కొత్త ప్రచురణలు

| ద గురు & ద గోల్ | హార్ట్ స్పీక్ 2005 (కన్నడం) | రోల్ ఆఫ్ ద మాస్టర్ ఇన్ హ్యూమన్ ఎవల్యూషన్ (తెలుగు) | మై మాస్టర్ (హిందీ) | రియాలిటీ ఎట్ డాన్ |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| ట్రూత్ ఎటర్నల్ | ట్రూత్ ఎటర్నల్ (తమిళం) | హి ద వండర్ - వాల్యూం 2 (హిందీ) | మై మాస్టర్ (మలయాళం) | అభ్యాసి డైరీ |
|  |  |  |  |  |

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమములు

### పన్వేల్, ముంబై

డిసెంబర్ 25-29 తేదీలలో మూడు రోజుల విషయ పరిజ్ఞానాన్ని పంచుకోవడం పై ఒక సదస్సును ఏర్పాటుచేయగా 35 మంది ఇందు పాల్గొన్నారు. మొదటి రోజు 'రియాలిటీ ఎట్ డాన్' పుస్తకాన్ని హిందీ మరియు ఇంగ్లీషులలో పుస్తక పఠన విభాగంలో చదివి వినిపించారు. మాస్టర్‌గారి 'సీ ఆఫ్ లవ్' అనే దృశ్య లఘు చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. రెండవరోజు సహజమార్గ సాధన, వలంటీర్ వర్క్‌లపై ప్రసంగములను జతచేయడమైనది. సదస్సు ముగింపు రోజున అభిప్రాయ సేకరణలను అభ్యాసీలనుండి సేకరించి, సహనం, ప్రేమ మరియు క్రమశిక్షణ వంటి అంశాలపై అప్పటికప్పుడు మాట్లాడమని అడిగారు. మన ప్రియతమ గురువర్యుల ప్రథమ దర్శనము పట్ల వారి అనుభవాలను అందరితో ప్రతీ అభ్యాసీ పంచుకోవడంతో ఆ రోజు ముగిసింది. ఈ కార్యక్రమం యొక్క విషయం "ముందుచూపు" తమలోని లక్షణాలను తీసుకుని, మూడు ఎమ్‌ల దిశగా తమలో మార్పు తీసుకురావడమే దీని అర్థం. ఈ మూడురోజులలో దీనిని ఎంతో చక్కగా వెలికి తీయడమైనది.

## భుజ్ ఆశ్రమం, శంకుస్థాపన


డా॥ ఎన్.ఓ.చౌహాన్, భుజ్ కేంద్రం ప్రశిక్షకులు, జనవరి 24వ తేదీ ఆశ్రమానికి పునాది రాయి వేయగా 75 కన్నా అధిక సంఖ్యలో అభ్యాసీలు స్థలం వద్ద హాజరైన శుభసందర్భంలో మాస్టర్ సాన్నిధ్యాన్ని అనుభూతి చెందారు. దాదాపు 97873 చదరపు అడుగుల ఆశ్రమ స్థలాన్ని సిటీ స్క్వేర్ టౌన్‌షిప్ వారు 2005లో విరాళంగా ఇచ్చారు. భుజ్ పట్టణానికి సుమారు 12 కి.మీ. దూరంలో ఇది ఉంది.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## మన ప్రియతమ గురుదేవుల 84వ జన్మదినోత్సవాలు

తేదీలు: 2010, జూలై 23 నుండి 26 వరకు
స్థలము : బాబూజీ మెమోరియల్ ఆశ్రమం
శ్రీ రామ చంద్ర మిషన్, IIM రోడ్
లక్నో (యు.పి.), ఇండియా.




ప్రియమైన సోదరీసోదరులారా,

ప్రణామాలు! మాస్టరుగారి మాటల్లో చెప్పాలంటే "ఈ భండారా అనేది ఒక చక్కని పరిమళంతో కూడిన చన్నీటి-సరోవరం లాంటిది, దీనిలో స్నానమాడినందువల్ల, ముఖ్యంగా మునగటం వలన అభ్యాసి తనకు తాను ఆధ్యాత్మిక వినూత్నతను సంతరించు కుంటాడు."

మన ప్రియతమ గురుదేవుల 84వ జన్మదిన ఆనందోత్సవాల సందర్భంలో, వారి అపారమైన కృపా సముద్రంలో లీనమయ్యే మరొక అవకాశం ప్రసాదించినందులకు మన గురుదేవులకు కృతజ్ఞులమై ఉన్నాము. ఈ భండారా లక్నో నగరంలో జూలై 22 నుండి 26 వరకూ జరుగు తుంది. జూలై 25న గురుపూర్ణిమ మహా పర్వదినం కూడా మన ప్రియతమ గురుదేవుల దివ్య ప్రత్యక్ష సన్నిధిలో జరుగుతుంది.

...మనం జీవించే ప్రతీ క్షణం, తీసుకునే ప్రతీ ఊపిరి కూడా, వారు ఈ విధంగా మనలను ఈ అస్తిత్వంలో కొనసాగనిస్తున్నందుకు ఆ దివ్య గురుదేవులకు కృతజ్ఞతను ప్రకటించే విధంగా ఉండాలి. ఈ శుభ సందర్భాన మనమందరం ఎక్కువ సంఖ్యలో ప్రేమతోనూ, కృతజ్ఞతా భావంతోనూ నిండిన హృదయంతో పాల్గొని, ఈ ప్రత్యేక సరోవరంలో మునిగి తరిద్దాం.

స్నేహాభిమానాలతో
అజయ్ భట్టర్

ఉత్సవ ఆహ్వానమూ, రిజిస్ట్రేషన్, లక్నోకు చేరే ప్రయాణ వివరాలూ, వగైరా అన్నీ మన ఈ మిషన్ వెబ్ సైట్‌లో లభ్యమవుతాయి:
http://www.sahajmarg.org/24july2010/index.jsp

ఉత్సవ సంబంధిత సమాచారం కోసం, తాజా సమాచారం (అప్ డేట్స్) కోసం దయచేసి ఈ వెబ్ పేజీని సందర్శించండి. వీలైనంత త్వరగా అభ్యాసీలందరూ, సాధ్యమైనంత వరకూ **మే 15, 2010** లోపల రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి.
మరిన్ని స్పష్టీకరణల కోసం ఇక్కడ సంప్రదించండి:
24july.registration@srcm.org or 24july.helpdesk@srcm.org

## ట్రావెల్ రిక్వెస్ట్ సమాచారం మరియు దరఖాస్తు ఫారాలు

మనపాక్కం కాని ఇండియాలో ఇతర ఆశ్రమాలు సందర్శించటానికి కాని ఈ దిగువ వెబ్ చిరునామాలో సమాచారం లభ్యమవుతుంది:
http://www.sahajmarg.org/smww/bma-request-to-visit.

మనపాక్కం ఆశ్రమం సందర్శించటానికి కాని, మాస్టరుతో ప్రయాణించటానికి కాని లేక భండారాలో పాల్గొనటానికి కాని ట్రావెల్ రిక్వెస్ట్ అప్లికేషన్ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవటం అభ్యాసీలందరికీ తప్పనిసరి.


ఈ అనుమతిని కోరే ప్రతీ వ్యక్తీ కూడా తమ ప్రిఫెక్ట్ ద్వారా కాని, కంట్రీ-ఇన్‌ఛార్జి/రీజనల్ కో-ఆర్డినేటర్ ద్వారా కాని సిఫార్సు చేయబడాలి.

దయచేసి ఇక్కడ ఇచ్చిన మార్గదర్శకాలు, దరఖాస్తు పద్ధతులను జాగ్రత్తగా పాటించాలి. సత్సంగ్‌లకు, క్రిస్టకు, రిట్రీట్ సెంటర్లకూ ప్రత్యేక ట్రావెల్ రిక్వెస్ట్ ఫారాలు, ఆయా కేంద్రాలకు సంబంధించిన వెబ్ పేజీల్లో లభ్యమవుతాయి.

## గతంలోనికి తొంగిచూచుట

**నవంబరు 1950: (బాబూజీ డైరీ నుండి):** "పూజ కంటె మాస్టరుగారి ఆదేశాలను శిరసా వహించటం శ్రేష్ఠం. ఎవరైనా లాలాజీ కోసం పనిచేస్తే నేను వారి పట్ల ఆకర్షితుడనవుతాను."


**1954:** "రియాలిటీ ఎట్ డాన్" అనే పుస్తకం మొట్టమొదటి సారిగా 1954లో ప్రచురించబడింది. ఈ చిత్రంలో ఈ పుస్తకం కవరు పేజీ చూడవచ్చు.




**ఈ పుస్తకంలోని ఒక వాక్యం:** "లక్ష్యాన్ని చేరుకోవాలన్న తీవ్రమైన అసహనం, నిరంతర అశాంతి, ఇవే మన త్వరిత పురోగతికి దోహదపడే సాధనాలు."

"ఆధ్యాత్మిక సాధనలో నిమగ్నమైన మానవుడి తయారీకి అత్యవసరమైనది మితంగా ఉండటం. ఈ పదం చాలా విస్తృతమైనది, ఇది ప్రతీ మానవ చర్యకూ వర్తిస్తుంది. దీని అర్థం, అన్ని కర్మేంద్రియాలనూ, జ్ఞానేంద్రియాలను, ఎక్కువ గాకుండా, తక్కువ గాకుండా, సహజంగా ఆ సమయానికి, అవసరమైనంత మేరకు ఒక ప్రత్యేక ప్రయోజనం కోసం, లేశమాత్రం కూడా మనసుపై ముద్ర పడకుండా సమతుల్యతను సాధించటమే."

**డిసెంబరు 1957:** పూజ్య బాబూజీ మహారాజ్, గుల్బర్గా, కర్ణాటకలో వార్షిక సమావేశంలో ఇచ్చిన "భగవత్ సాక్షాత్కారానికి సులభమైన మార్గం" అనే సందేశంలో నుండి.




"నా వ్యక్తిగత అనుభవం ఆధారంగా నేనొక సరళమైన పద్ధతిని సూచిస్తు న్నాను, దాన్ని అందరూ చాలా సులభంగా చెయ్యగలుగుతారు. సాధకుడు తన హృదయాన్ని గనుక ఆ దివ్య మాస్టరుకు ఇవ్వగలిగితే, అంటే ఒక కానుకగా గనుక ఇవ్వగలిగి నట్లయితే, ఇక చెయ్యవలసిందేదీ ఉండదు. ఈ చర్య చాలా సహజంగా ఆ అనంత సత్‌తత్త్వంలోకి లీనమయ్యేలా సాధకుడిని తీసుకువస్తుంది."

**"మరొక్కవిషయం:** అత్యంత సులభంగా ఈ హృదయాన్ని సమర్పించటానికి అవసరమైనది కేవలం సంకల్పం మాత్రమే. కాని ఆ సంకల్పం ఎంత తేలికగా, సూక్ష్మంగా ఉంటే ఆ పని అంత ప్రభావపూరితంగా పనిచేస్తుంది."

మూలం: రియాలిటీ ఎట్ డాన్, శ్రీ రామ చంద్రుని సంపూర్ణ రచనలు సంపుటి 3, (రామచంద్రుని ఆత్మకథ సంపుటి 2, దివ్యసుధాధార లోని పేజీలు)

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# పూజ్య లాలాజీగారి జన్మదిన వార్షికోత్సవములు



పూజ్య లాలాజీ మహరాజ్‌గారి జన్మదిన వార్షికోత్సవములు వసంతపంచమిగా ఫిబ్రవరి 2వ తేదీ నాడు దేశవ్యాప్తంగా అన్ని కేంద్రములలో నిర్వహించబడినవి. రాష్ట్రాల వారీగా వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఆంధ్రప్రదేశ్, **కొలకలూరు మరియు ఖమ్మం** ప్రాంతాలతో కలసి పూర్తి రోజు కార్యక్రమములను నిర్వహించింది. కొలకలూరు కేంద్రం ప్రసంగములు, క్విజ్ కార్యక్రమములు మరియు వ్యక్తి ఆకర్షణలకు ఏ విధంగా గురి అవుతాడనేది మరియు మాస్టర్‌గారి సహాయము, నిరంతర స్మరణలతో అతడు అటువంటి పరిస్థితులనుండి విజయవంతంగా ఏ విధంగా బయటపడతాడు అని చూపుతూ ఒక నాటికను ప్రదర్శించారు. ఖమ్మం సెంటర్‌కు సమీప సబ్ సెంటర్లనుండి 164 మంది అభ్యాసీలు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

అస్సాంలోని **గౌహతి** సెంటర్ 150 మంది అభ్యాసీలు హాజరవ్వగా ఈ ఉత్సవమును జరుపుకున్నది. జోనల్ ఆశ్రమ స్థలానికి వెళ్ళడానికి ఇతర ప్రాంతాల అభ్యాసీల కొరకై ప్రత్యేక ఏర్పాటు చేసారు. విశ్వాసం, సజీవ గురువు ప్రాధాన్యత, సహజ మార్గము మరియు భగవద్గీతలపై ప్రసంగములను వినిపించగా తదుపరి లాలాజీ మహరాజ్‌పై దృశ్య శ్రవణ ప్రజంటేషన్స్‌లను మరియు విలువల ఆధారిత కార్యక్రమములు కొన్నింటిని ప్రదర్శించడం జరిగింది. ఈ ఉత్సవమును నిర్వహించడము ద్వారా స్థానిక అభ్యాసీలు తాము ఎంతో నేర్చుకున్నామన్న అనుభవాన్ని పొందారు.



ఖమ్మం



గౌహతి

జార్ఖండ్‌లోని **లాల్‌పానియా** సెంటర్‌వారు ఈ ఉత్సవమును అత్యుత్సాహము మరియు భక్తితో జరుపుకున్నారు. ఉదయం 7.30 ని॥ల సత్సంగము తరువాత సో॥ ఎన్.కె. సహ్ లాలాజీ మహరాజ్ బోధనలను పేర్కొన్నారు. మాస్టర్ మిషన్ మరియు మెథడ్‌లపై సోదరి రత్నసహ్ ఒక క్విజ్‌ను నిర్వహించారు. ఇది అభ్యాసీలలో ఎంతో ఉత్సాహాన్ని కలిగించి వారు హృదయపూర్వకంగా ఇందు పాల్గొనేటట్లు చేసింది. ఈ సదస్సు అభ్యాసీల నడుమ భక్తి భావాన్ని పెంపొందింపచేసి, అభ్యాసీల కుటుంబములలోని ఇంకా సాధనను చేపట్టని ఇతర సభ్యుల నడుమ ఉత్సాహాన్ని వృద్ధి చేసింది. సాయంత్రపు సత్సంగము తదుపరి ఉత్సవము ముగిసింది.

కర్ణాటకలోని **గుల్బర్గా, హుబ్లి మరియు బీదర్‌లు** వారి వారి కేంద్రాలలో ఉత్సవములను జరుపుకున్నాయి. గుల్బర్గా సెంటర్‌లో ఈ శుభదినాన 14 మంది ఔత్సాహికులు పరిచయాత్మక సిట్టింగులను తీసుకున్నారు. హుబ్లీ సెంటర్‌లో ఆరోజు పూర్తి కార్యక్రమాలను 150 మందికి పైగా అభ్యాసీలు సమీకృతులైనారు. బీదర్ సెంటర్‌కు సమీప కేంద్రాలనుండి అభ్యాసీలు ఉత్సవానికి హాజరైనారు. ప్రేమ మరియు కృపతో నిండిన రోజది.

**మంగుళూరు** సెంటర్ ఒక పూర్తి రోజు కార్యక్రమమును నిర్వహించగా దాదాపు 50 మంది అభ్యాసీలు లాలాజీ మహరాజ్ జన్మదినోత్సవానికి హాజరయ్యారు. రెండు సత్సంగములకు జతచేస్తూ 'సేవ ద్వారా ప్రేమను పెంపొందించుట' అనే మాస్టర్‌గారి ప్రసంగముపై ఒక సదస్సును నిర్వహించి ఈ ప్రసంగమును చదివి వినిపించారు. బ్రంచ్ తదుపరి కార్యక్రమము అభ్యాసీలు పాడిన పాటలు, ప్రసంగములతో కూడి ఉంది. మధ్యాహ్నం సదస్సులో 'సీ ఆఫ్ లవ్' అనే మాస్టర్‌గారి ప్రసంగమును చూపడం జరిగింది.

**బెంగుళూరు,** పరంధాం ఆశ్రమం 2008 నవంబరులో ప్రారంభించిన తరువాత మొదటిసారిగా బెంగుళూరులోని అభ్యాసీలందరూ పూజ్య లాలాజీ జన్మదినాన్ని జరుపుకోవడానికి ఇక్కడ సమీకృతులైనారు. దాదాపు 1300 మంది అభ్యాసీలు, 100 మంది పిల్లలు హాజరయ్యారు. లాలాజీగారి జీవనం, బోధనలపై ప్రసంగము ఇవ్వబడినవి. 'లాలాజీ మహరాజ్ జీవితము' పై తీసిన చలనచిత్రాన్ని అభ్యాసీలందరూ తిలకించేందుకు వీలుగా ఆశ్రమములోని చిన్న చిన్న ప్రదేశాలులోని సిసిటివి ద్వారా ప్రదర్శించారు. సాయంత్రపు సత్సంగముతో ఉత్సవము ముగింపుకు వచ్చింది.



హుబ్లి



మంగుళూరు



బెంగుళూరు


అలూవా


మిర్జాపూర్


కోల్‌కత

కేరళ బసంత్ ఉత్సవమును **అలూవా, ఎర్నాకులమ్, పాలక్కాడ్, పట్టంబి మరియు కసర్‌గాడ్** వంటి కేంద్రాలతో కలిసి పూర్తిరోజు కార్యక్రమములను ఆ ఆశ్రమాల వద్ద నిర్వహించింది. 7.30లకు ఉదయపు సత్సంగముతో ఆరోజు ప్రారంభ మైనది. బ్రేక్‌ఫాస్ట్ తదుపరి లాలాజీ మహరాజ్ జీవితంపై గల దృశ్యచిత్రాన్ని ప్రదర్శించారు. ఉత్సవములో భజనల ఆలాపన మిషన్ సాహిత్య పఠనలు కూడా నిబిడి ఉన్నాయి. పాలక్కాడ్ సెంటర్‌కు పతిరిపాల నెమ్మర, కొంగాడ్ మరియు ఒట్టపాలమ్ కేంద్రాల అభ్యాసీలు విచ్చేసారు.

కసర్‌గాడ్ కేంద్రంవారు నిర్వహించిన స్వీయ అంచనాల ప్రశ్నావళిలోని సంఘంతో అభ్యాసీ కలయిక, పని యెడల, కుటుంబంలో వారి ధోరణి, శారీరిక, మానసిక స్థితుల జాగరూకత మరియు ఆధ్యాత్మికత అనే అంశాలు కలిగి ఉన్నాయి.

ఇటువంటి ప్రశ్నావళిని లాలాజీ మహరాజ్ నైతికతకు ఇచ్చే ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రూపొందించడం జరిగింది. పాల్గొన్నవారు ఉత్సవ సందర్భంలో కృతజ్ఞత మరియు పరమానందముతో నిండిన వాతావరణమును అనుభూతి పొందారు.

**మిర్జాపూర్** సెంటర్ ఉత్తరప్రదేశ్ వారు బసంత్ ఉత్సవమును సేవాధర్మము మరియు అత్యుత్సాహముతో జరుపుకున్నారు. ఉదయం సత్సంగము తరువాత భిన్న అంశాలపై ప్రసంగములు, భక్తి గీతాల ఆలాపన మరియు లాలాజీ మహరాజ్‌గారి సందేశాల పఠనలు జరిగినవి.

పశ్చిమ బెంగాల్‌లోని **కోల్‌కత, గాంగ్‌టక్, రాణిగంజ్ మరియు సిలిగురి** సెంటర్లు ఉత్సాహము, ఉల్లాసము మరియు అంతర్గత ఆనందముతో జరుపుకున్నాయి. రాణీగంజ్ సెంటర్ సత్సంగము తరువాత ప్రశ్నోత్తరాల సదస్సు నొకదానిని చేపట్టారు. కోల్‌కత సెంటర్ అభ్యాసీలు విస్పర్స్ మరియు డైలీ రిఫ్లెక్షన్స్ సందేశాలను చదివి వాటి భావంపై ధ్యానం చేసారు. లాలాజీ మహరాజ్ జీవనంపై గల చలనచిత్రాన్ని సాయంత్రం సత్సంగములో ఉత్సవము ముగింపునకు ముందుగా ప్రదర్శించారు.

## వనితల విద్యావిభాగము, కోల్‌కత

కోల్‌కత ఆశ్రమములోని యువతులు ఒక పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందు వారి క్రియాత్మక జీవితానికి సంబంధిత సహజ మార్గములోని విభిన్న అంశాలను ఇందు చర్చిస్తారు.

ప్రతీ వారం ఒక అంశాన్ని ఎంపిక చేసుకుని, సభ్యులందరినీ ఆహ్వానించి ఆ అంశానికి సంబంధించిన వారి అనుభవాలను అందరితో పంచుకోవలసినదిగా కోరుతారు. అటువంటి ఒక సమావేశంలో దశ నియమాలలో ఒక నియమము 'అందరినీ సోదరులుగా భావించి, వారిని అలానే ఆదరింపుము' ను చర్చించడం జరిగింది. మనం కుటుంబ జీవనంలో ఎదుర్కొనే పర్యవసానాలు ఎదిగిన పిల్లలతో ఎలా వ్యవహరించాలి మరియు మన విలువలు, మరియు పాశ్చాత్య నాగరికత యొక్క పెరుగుతున్న ప్రభావం ఈ రెండింటి నడుమ నిర్దిష్టమైన సమతుల్యతల వంటి అంశాలకు పరిష్కారాలను కోరడమైనది. అటువంటి ముఖాముఖీ కార్యక్రమంలో మన పిల్లలు నైతిక సూత్రాలను కేవలం వారి మంచి కొరకై పాటించాలని మనం ఎలా కోరుకుంటామో అదే విధంగా మన మాస్టర్‌గారి పిల్లలుగా మనం కూడా, మన ప్రగతికై వారు చెపుతున్న వాటిని తప్పక పాటించాలని స్పష్టముగా అవగతమవుతోంది. మనం డైరీలను వ్రాయటం, అహాన్ని ఎలా వదులుకోవాలి, విశ్వప్రార్థన మరియు నిరంతర స్మరణ వంటి అంశాలను అనేక సదస్సులలో చర్చించడం జరిగింది. వ్యక్తిగతంగా ప్రతీ ఒక్కరిని ఆమె వ్యక్తిగత దృక్పథాన్ని, సమస్యలు మరియు సంబంధిత పరిష్కారాలను పంచుకోవలసినదిగా ఆహ్వానించడమైనది. జీవితంలో వాస్తవ పరిస్థితులను ఎదుర్కొంటున్నందున ఈ స్త్రీలు తమ దైనందిన జీవితాలలో సహజ మార్గం యొక్క విభిన్న కోణాలనన్నింటినీ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. తమ భావనలను పంచుకోవడం ద్వారా వారు మరింత ప్రగాఢ విశ్వాసంతో స్పష్టతను చేకూరుస్తూ సహజ మార్గ సిద్ధాంతములను అమలుచేయ ప్రయత్నించినపుడు నూతన ద్వారాలు తెరుచుకున్నాయి.

## లాల్‌పనియా నందు విహారయాత్ర

జార్ఖండ్‌లోని రాంచీ మరియు లాల్‌పనియా అభ్యాసీలు సహజ మార్గాన్ని చర్చించుటకై అందరూ కలవాలని, అదే విధంగా విహారయాత్రకు వెళ్ళినట్లు ఉంటుందని ఆలోచించారు. లాల్‌పనియా ఆతిథ్యాన్ని ఇవ్వగా రాంచీ సెంటర్‌కు చెందిన సో॥ రామావతార్ సాహు కార్యక్రమాన్ని సమీకృతం చేసారు. సుమారు 20 మంది అభ్యాసీలు డిసెంబర్ 26వ తేదీన లాల్‌పనియాకు బయలుదేరారు. TTPS అతిథిగృహం వద్ద లాల్‌పనియా అభ్యాసీలు సోదర ప్రేమతో ఆహ్వానించారు. రాంచీ సెంటర్ అభ్యాసీలను ఆకర్షణీయమైన మరియు సహజమైన జలపాతం సంపూర్ణమైన వికాసాన్ని కలిగించింది. అందుకు సమానంగా సహజ మార్గ అంశాలపై చర్చలు కూడా సహజంగా జరగడం అందరికీ ప్రోత్సాహాన్ని కలిగించింది. ఆ ప్రభావ ఫలితంగా లాల్‌పనియా నుండి ముగ్గురు, రాంచీ నుండి ఒకరు వెనువెంటనే పరిచయాత్మక సిట్టింగులు తీసుకోవడం కనిపించింది. ఆహారం ఆతిథ్యం మరియు ప్రేమలు, మనలో ప్రతీ ఒక్కరిపై మాస్టర్‌గారు నిశ్శబ్దంగా చేయు పని ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వచ్చింది మరియు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించవలసిన ప్రేరణ కలిగించింది.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎకోస్ ఇండియా న్యూస్‌లెటర్

## పరిచయాత్మక స్థాయి శిక్షణా కార్యక్రమం

SMRTI వారు అభ్యాసీలకు అందచేస్తున్న దృశ్య శ్రవణ శిక్షణా పరికరాలు సహజ మార్గ విధానము యొక్క ధ్యాన సాధనపై స్పష్టతను అందిస్తోంది. మాస్టర్‌గారి ప్రసంగాలలోని సందేశాలు దృశ్య శ్రవణ రూపంగా ఉండి అభ్యాసీ ఏకాగ్రతను నిలుపుతున్నాయి. ఈ కార్యక్రమమును SMRTI వారిచే శిక్షణ పొందిన శిక్షణాధికారులు నిర్వహిస్తున్నారు. వారి వలన ఈ కార్యక్రమ నిర్వహణ మరియు ప్రణాళిక యొక్క ప్రయత్నం సులభసాధ్యమైనందున తరచుగా దీనిని విభిన్న కేంద్రాలలో నిర్వహించ వీలవుతోంది.

క్రింద సూచించిన కేంద్రాలలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విషయాలను మెచ్చామని ఇటువంటి కార్యక్రమముల ఆవశ్యకతను తెలుసుకుని తరచూ వీటిని నిర్వహించుటవల్ల తమ సాధనను క్రమబద్ధంగా చేసుకోవడానికి, అత్యుత్సాహాన్ని, ఆదర్శాన్ని పెంపొందిస్తాయన్న భావనను వారు తెలియచేసారు.

- **రాయ్‌చూర్**లో ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7వ తేదీన 32 మందితో నిర్వహించారు.
- **నెల్లూరు, ఆంధ్రప్రదేశ్** నందు జనవరి 10న నిర్వహించగా దాదాపు 28 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. వారిలో చాలామంది యువతే. వారికెన్నో సందేహాలు ఉండగా చివరకు వారు పొందిన సమాధానా లన్నింటితో సంతృప్తి చెందారు.
- **చిత్తూరు, ఆంధ్రప్రదేశ్** నందు జనవరి 3న నిర్వహించగా దాదాపు 32 మంది కొత్త అభ్యాసీలు పాల్గొన్నారు.
- **తేనె, తమిళనాడు**నందు ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించగా రెండు సంవత్సరములలోపు మిషన్‌లో చేరిన పదిహేనుమంది ఈ కార్యక్రమానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సెంటర్‌నందు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటుచేయడం ఇదే ప్రథమం. అభ్యాసీలందరు ఎంతో అత్యుత్సాహముతో దీనిని స్వీకరించారు.
- **అన్నూర్** సెంటర్, కోయంబత్తూర్ సమీపంలోని ఈ కేంద్రంలో ఫిబ్రవరి 14వ తేదీన నిర్వహించగా, కోయంబత్తూర్ సెంటర్‌నుండి వచ్చిన సో॥ పళని కుమరన్ ఆధ్వర్యంలో జరుగగా దాదాపు 20 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొద్ది నెలల క్రితమే ప్రారంభమైన ఈ కేంద్రం ప్రగతి వేగవంతమైనది.



చిత్తూరు



అన్నూర్



రాయ్‌చూర్

## వ్యాసరచన కార్యక్రమము – సర్టిఫికెట్స్ అందజేయుటం

యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ యువత దినోత్సవం (2009 ఆగస్టు, 12) సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అఖిల భారత వ్యాసరచనా పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ అందచేయుటకై <u>వైజాగ్</u> ఆశ్రమము నందు ఫిబ్రవరి 7వ తేదీన బహుమతి ప్రదానోత్సవమును ఏర్పాటుచేసారు. దాదాపు 800 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సహా, మరియు విద్యాసంస్థల అధికారులు ఈ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఆంధ్రా మెడికల్ కాలేజ్‌కు ఉత్తమ ప్రదర్శనకు ఒక షీల్డ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా దాదాపు 420 సర్టిఫికెట్‌ను కూడా ఇవ్వడం జరిగింది. ప్రేమ, ఏకత్వం మరియు సోదరభావం వంటి మానవ విలువలను పసిమనస్సులలో పెంపొందించడానికి మన మిషన్ చేస్తున్న ప్రయత్నాలను ఎందరో హర్షించారు.

<u>హైదరాబాద్</u> సెంటర్ జోన్ 1A (AP-North) లో గెలుపొందిన వారికొరకై ఒక కార్యక్రమాన్ని జరిపింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి జోనల్ ఆశ్రమానికి రావలసినదిగా వారికి ఆహ్వానించడమైనది. సర్టిఫికెట్‌తో పాటుగా ప్రతి ఒక్కరికీ వర్ణచిత్రాలతో కూడిన "నా గురువర్యులు" పుస్తకాన్ని అందచేసారు. బహుమతి ప్రదానం ముందుగా జరిగిన సదస్సులో మన సంస్థ ఏమిటి మరియు మానవాళికి అది అందచేస్తున్నది ఏమిటి అనే విషయాలపై ఒక సంక్షిప్త అవలోకనాన్ని అందచేయడం జరిగింది. వ్యాసాలకై ఇచ్చిన అంశాలపై తమ ఆలోచనలను పంచుకోవలసినదిగా శ్రోతలను ఆహ్వానించడం జరిగింది. యువత తమ పరిశీలనల ద్వారా తెలుసుకున్న విషయాలను మాట్లాడడం చూస్తే ఆనందదాయకమైనది. ప్రేమ ఒక్కటే ఈ ప్రపంచాన్ని సుందరంగా తీర్చిదిద్ద గలదని ప్రతీ ఒక్కరు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. కొందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మానవాళి ఉన్నతికై నిశ్శబ్దంగా చేయూతనిస్తున్న సంస్థల వంటి మన సంస్థను మెచ్చుకున్నారు.

ఫిబ్రవరి 2న చిన్నవళ్ళికులమ్, **విరుధ్‌నగర్** ఆశ్రమము నందు సో॥ ఎ.పి.దురై, SRCM జాయింట్ సెక్రటరీ గారిచే సర్టిఫికెట్స్ పంపిణీ జరిగింది. 43 మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్స్‌ను అందుకున్నారు. తల్లిదండ్రులు మరియు విచ్చేసిన ఇతరుల కొరకై ఆ సాయంత్రము ఒక ఓపెన్‌హౌస్‌ను చేపట్టారు.

**సూరత్**నందు ప్రాంతీయంగా గెలుపొందిన వారితో కలిపి వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్స్‌కు కూడా ప్రశంసాపత్రాలను అందచేయడం జరిగింది. దాదాపు 45 మంది అతిథులను ఆహ్వానించారు. గుజరాత్, జోనల్ కో–ఆర్డినేటర్ సో॥ వినయ్ చావడా, వ్యాసరచన వివరాలను సంక్షిప్తంగా తెలియ చేసారు. డా॥ సురేంద్ర అగర్వాల్ (CIC సూరత్) సహజ మార్గం సాధనా విధానమును స్పష్టీకరిస్తూ SRCM విభిన్న కార్యక్రమాలను ఎత్తిచూపుతూ ఒక ప్రజంటేషన్‌ను ఇచ్చారు.



హనూర్



ధార్వాడ్



గాంధీగ్రామ్



## *VBSE* కార్యక్రమములు

### గాంధీగ్రామ్, తమిళనాడు

గాంధీగ్రామ్ రూరల్ యూనివర్సిటీ మరియు గాంధీగ్రామ్ ట్రస్ట్‌వారు గాంధీగ్రామ్‌లోని లక్ష్మీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపక సిబ్బందిని, శిక్షణను అర్థించువారికై రెండు రోజుల VBSE కార్యక్రమము నొకదానిని ఏర్పాటు చేశారు. సుమారు 250 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం జనవరి 8, 9 తేదీలలో జరిగింది. మొదటిరోజు సోదరి సీత మనస్సు క్రమబద్ధీకరణ ఆవశ్యకత, దాని మార్గాలు, విలువ, సౌశీల్య నిర్మాణం మరియు సమతుల్య మనుగడలపై మాట్లాడారు. రెండవరోజు యోగ మరియు సహజ మార్గంలు కలిగియున్న పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను చూపారు. ధ్యానం మరియు ఆధ్యాత్మికతల లాభాలపై ప్రసంగాలు జరిగినవి. గాంధీగ్రామ్ ట్రస్ట్ యొక్క అనాథ శరణాలయములోని పిల్లలతో కలిసి చేసిన ముఖాముఖీ కార్యక్రమము చెప్పుకోదగినది. వారికి మిషన్ ప్రార్థనను, దాని అర్థాన్ని నేర్పడమైనది. వలంటీర్లు లక్ష్మీ సేవా సంఘం, సిద్ధ మెడిసన్ ప్రిపరేషన్ యూనిట్‌లను కూడా వెళ్ళి అక్కడ పనిచేయు వారిని కలిసి మాట్లాడారు.

### ధార్వాడ్, కర్ణాటక

ధార్వాడ్, విద్యావర్ధక హాల్ నందు జనవరి 9వ తేదీన ఒక VBSE కార్యక్రమం జరిగింది. బాలబాలికలు, JSS స్కూల్ మరియు ఇతర స్కూల్స్‌కు చెందిన 40 మంది అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం సమావేశాన్ని సోదరి ఆశ మరియు సోదరి సరోజులు నిర్వహించి, విలువల ప్రాధాన్యత మరియు పిల్లలకు విలువలను ఎలా బోధించాలో తెలిపారు. మధ్యాహ్నం సో॥ అడిల్‌కమల్ మనస్సు క్రమబద్ధీకరణ మరియు ధ్యానంల గూర్చి మాట్లాడారు. సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకూ సోదరి వరలక్ష్మి తల్లిదండ్రుల కొరకై ఒక సదస్సును జరిపారు. బాలవికాస అకాడమి ప్రెసిడెంట్ మిస్టర్ శంకర్ హళ్‌గట్టి ఈ కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు.

### కోల్‌కత

కోల్‌కత కేంద్రం జనవరి 10వ తేదీన VBSE వలంటీర్ల కొరకై ఒక శిక్షణా కార్యక్రమాన్ని జరిపింది. VBSE భావాలను పరిచయం చేయడం, మరియు వాటికి ఏ విధంగా అమలు చేయవలెనో ఉదాహరణల ద్వారా వివరించుట ఈ కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం. దేనినీ ఎవరూ బోధించలేరని, విద్య అనేది విద్యార్థిలోని ఉన్నతమైన దానిని హృదయం నుండి ప్రకటితం చేయడమని VBSE విస్పష్టంగా చెబుతుంది. ఆధ్యాత్మిక విలువలపై సాధనాపరమైన విద్యను చిన్న పిల్లలలో నాటడం ద్వారా సవాళ్ళను ఎదుర్కోవడానికి యువత సిద్ధమవుతారు. VBSEని ఎలా నిర్వహించవలెనో తెలిపే వివిన్న ప్రయోగాలను పాల్గొన్నవారికి విపులీకరించారు. ఈ సమావేశానికి అనుకూలమైన స్పందన రాగా వలంటీర్లు చాలామంది VBSE ఉద్యమంలో స్థానిక బృందంలో చేరడానికి తమ సమ్మతిని తెలిపారు.

### హనూర్, కర్ణాటక

జనవరి 17వ తేదీ హనూర్ సెంటర్ ఉపాధ్యాయులకై ఒక VBSE కార్యక్రమాన్ని జరపగా 50 మంది ఉపాధ్యాయులు, 31 స్కూల్స్ నుండి వచ్చినవారు వారిలో 12 మంది టీచర్లు అభ్యాసీలు. వీరంతా సమాప గ్రామాలలోని విద్యాసంస్థలు, స్కూల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. సౌశీల్య నిర్మాణం, సహనాన్ని అభివృద్ధి చేసుకొనుట, ప్రార్థన ప్రాధాన్యత మొదలైన అంశాలను ఇందు చేర్చడమైనది. ఈ కార్యక్రమాన్ని 2 సమావేశాలుగా ఉదయం 3 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు నిర్వహించగా పాల్గొన్న వారందరి నుండి అనుకూల స్పందన వచ్చింది. “లక్ష్యాన్ని సాధించుటకై సంకల్పం యొక్క ప్రాధాన్యత”, “టైమ్ మేనేజ్‌మెంట్”, “ఆధ్యాత్మిక జీవనం మరియు భౌతిక జీవనాల నడుమ సంబంధం” మరియు “మానవ సమైక్యత” లను విద్యార్థులు నటించిన దృశ్య చిత్రాలను పాల్గొన్న వారికి ఈ వర్క్‌షాప్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ఇటువంటి వర్క్‌షాప్‌లను అధికంగా నిర్వహించుట ద్వారా విలువల ఆధారిత విధానమును ముందుకు తీసుకువచ్చి తమతమ స్కూల్స్‌కు పరిచయం చేయాలని కోరిన టీచర్ల నుండి వచ్చి అనుమాల స్పందనతో ముగిసింది.

### యువత కార్యక్రమం, రాంచీ

జనవరి 26న రాంచీ గుజరాతీ స్కూల్‌నందు జరిపిన సెమినార్‌లో 14 నుండి 23 సంవత్సరాల వయస్సుగల 49 మంది పాల్గొన్నారు. సోదరులు ఎ.కె.లాల్ సహజ మార్గ ప్రార్థనను వారికి పరిచయం చేసి నిశ్శబ్దతను పాటిస్తూ ప్రార్థించమని కోరారు. సో॥ మనోజ్ తివార వ్యక్తితము, మరియు వ్యక్తిత్వ వికాసముల గూర్చి మాట్లాడారు. వారి మాటల సారాంశం వ్యక్తిత్వము యొక్క వాస్తవ వికాసము ఏమిటంటే వాస్తవమైన ‘నేను’, నాలోని ‘నేను’ అనే దివ్యత్వాన్ని బయల్పరచడానికి ముసుగులను అన్నింటినీ తొలగించాలి. సహజమార్గంలోని దశ నియమాలను అనుసరించుట ద్వారా ప్రకృతిసిద్ధమైన ప్రక్రియ సహాయాన్ని అందించగలదు. దశనియమాలను సోదరి సునంద చౌహాన్ సంక్షిప్తంగా వివరించారు. పాల్గొన్నవారిని 7 విభాగాలుగా ఒక్కొక్క భాగంలో ఏడుగురు యువత ఉండేట్లుగా విడదీసి ప్రతీ ఒక్కరూ ఏడు నియమాలను (4 నుండి 10) వివరించవలెనని కోరారు. ప్రతీ విభాగంలో ఒక మధ్యవర్తి ఉండి బృంద సభ్యులలో ఒకరు బృందం యొక్క అభిప్రాయాలను తెలియపరచవలెను. ఎన్నో విషయాలు తెలియచేసి వాటిని చర్చించడమైనది. పాల్గొన్న వారిని వారి వారి అభిప్రాయాలను తెలుపమని కోరగా చాలామంది ముఖాముఖీ చర్చలలో ఇంకా అధిక సమయం కావాలంటూ, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను అధికంగా నిర్వహించాలని కోరారు.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్
కాంతి కేంద్రం

## ఇండోర్ ఆశ్రమము









ఇద్దరు అభ్యాసీలతో ప్రారంభమైన ఈ సెంటర్ ఇప్పుడు సుమారుగా 650 మంది క్రమబద్ధమైన అభ్యాసీల స్థాయికి పెరిగింది. మాస్టర్‌గారు 1986 సం॥లో ఫౌండర్స్ డే సెలబ్రేషన్స్, 1991 సం॥లో బసంత్ ఉత్సవ్, 1996లో మాస్టర్‌గారి జన్మదినోత్సవాల వంటి ప్రధానమైనవి ఇక్కడ నిర్వహించేందుకు అవకాశం కలిగించడం ద్వారా ఇండోర్ అభ్యాసీలను ఔచిత్యంతో దీవించారు.

ఇండోర్ ఆశ్రమము పట్టణం మధ్యభాగంలో రైల్వేస్టేషన్ మరియు బస్‌స్టాండ్‌లకు సుమారు 3.5 కిలోమీటర్ల దూరంలో ఉండి ప్రజలు తేలికగా పబ్లిక్ రవాణా సదుపాయాల నుపయోగించి ఇక్కడకు చేరుకోగలరు. 4050 చదరపు అడుగుల కొలతలు గల స్థలాన్ని 1992 జూలైలో కొనడమైనది. 1993 సం॥లో మాస్టర్ లాంఛనంగా శంకుస్థాపన చేసి, స్థలం వద్దనే సత్సంగం నిర్వహించారు.

నిర్మాణ పనులు పదిహేను నెలల కాలవ్యవధితో పూర్తి అయ్యి 1994 డిసెంబర్ 20 నుండి 24 తేదీలలో ప్రారంభోత్సవాన్ని అత్యుత్సాహముతో ఏర్పాటుచేసారు. మాస్టర్ ఈ సందర్భానికి వేంచేయగా, ఆ జోన్‌లోని అన్ని ప్రాంతాలనుండి అభ్యాసీలు హాజరై వారి సాన్నిధ్యాన్ని ఈ ఆనందకర సందర్భంలో సంతోషాన్ని పంచుకున్నారు.

ధ్యానమందిరంలో 2400 చదరపు అడుగుల విస్తీర్ణతలో హై రూఫ్ ఆర్‌సిసి కట్టడం నిర్మించడం జరిగింది. మరియు 800 చదరపు అడుగుల వేదిక కూడా దానితో కలసి నిర్మితమై ఉంది.

ఆశ్రమము ప్రణాళికాబద్ధంగా, అవసరమైన ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకుని, అభ్యాసీల ప్రయోజనం కొరకై వంటగది, భోజనశాలలు రెండవ అంతస్థులో, టాయ్‌లెట్ బ్లాక్‌లు, ఒక చిన్న తోట క్రింద అంతస్థులో ఏర్పాటుచేసారు. చిన్నదైన ఆఫీసు, లైబ్రరీ మరియు బుక్‌స్టాల్ ఏర్పాటుకూడా చేనశారు.

మాస్టర్‌గారు 1990 మరియు 2002 సం॥ నడుమ తరచూ ఇక్కడకు విచ్చేస్తూ ఇండోర్ అభ్యాసీలను వారి ప్రేమలో ముంచెత్తారు. ఈ కేంద్రం నిర్దిష్టంగా పురోగతి సాధిస్తూ ఉండడంతో, అభ్యాసీల సంఖ్య పెరుగుతుండడంతో త్వరలో స్థలాభావ పరిస్థితులు ఎదురయ్యాయి.

అదృష్టవశాత్తూ ఆశ్రమానికి ఆనుకుని ఉన్న 4050 అడుగుల స్థలం అందుబాటులో ఉన్నది. 2004 ఏప్రిల్ 28వ తేదీన కొనుగోలు చేయడమైనది. 2007న ఒక కొత్త హాలును పాత దాని క్రమంలో, స్థలాన్ని అంతటినీ చక్కగా ఉపయోగించదలచి రెండింటినీ కలిపి ఒక హాలుగా నిర్మించారు. 2009 ఫిబ్రవరి 16 నుండి 18 తేదీలలో జరిగిన అదనంగా చేర్చిన దానిని ప్రారంభించగా, ఆ సందర్భానికి దాదాపు 2000 మంది అభ్యాసీలు అందుకు హాజరయ్యారు.

నిర్మలమైన మరియు ప్రశాంతమైన ఆశ్రమ వాతావరణం అభ్యాసీల కార్యక్రమాలను అధికతరం చేసింది. ఇక్కడ దినవారీ సత్సంగములే కాకుండా ఆదివారం మరియు బుధవారం, శుక్రవారం ఉదయం సత్సంగము కూడా ఉంటుంది. ఇది విభిన్న కార్యకలాపాలైన VBSE వారి పిల్లల మరియు అధ్యాపకుల కొరకై కార్యక్రమాలు జోన్‌స్థాయి అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలు, ఓపెన్‌హౌస్ సదస్సులు, సాధనా కార్యక్రమము, స్టడీ గ్రూపులు, వ్యాసరచన పోటీలు, మొదలైనవెన్నో ఇక్కడ జరుపబడుతున్నాయి. ఇండోర్ సెంటర్‌వారు మాస్టర్‌గారి ఆదేశాలననుసారం VBSE కార్యకలాపాలను చేపట్టింది. పిల్లల కొరకై సమ్మర్‌క్యాంప్‌ను గత పది సంవత్సరాలుగా చేపడుతున్నారు. నోడల్ సెంటరైన ఇండోర్ సెంటర్ ఐడి కార్డులను తయారుచేయడం ద్వారా, ఫంక్షన్ రిజిస్ట్రేషన్, మిషన్ సాహిత్యాన్ని మరియు ప్రచురణలను అందచేయడం మొదలైన వాటిలో శాటిలైట్ సెంటర్ అభ్యాసీలకు సేవలనందిస్తోంది.

మొదట్లో అభ్యాసీలందరూ ప్రారంభకులైనందున పనిని ఎలా చేయాలో వారికి తెలియలేదు. సరైన వసతి ఏర్పాట్ల లోపం వంటి మొదలైన భౌతిక అసౌకర్యాలను మాస్టర్‌గారు కూడా ఎదుర్కొన్నారు. అయినప్పటికీ వారు ఆనందంగా ఈ కేంద్రానికి తరచూ వస్తూ, ఈరోజు ఇది ఎలా ఉన్నదీ అలా దానిని వారు తయారుచేసారు. వారే స్వయంగా ఎప్పుడు వెళ్ళాలి అనేది ప్రణాళిక వేయడం, వలంటీర్ బృందాలను తయారుచేయడం, వారితో కలిసి ఆహారాన్ని స్వీకరించడం, వారికి పనిని అప్పగించడం చుట్టుప్రక్కల కేంద్రంనుండి అభ్యాసీలను ఆహ్వానించడం, వలంటీర్లతో కలసి పనిచేయడం వ్యక్తిగతంగా తానే వసతి సదుపాయాలను చూసుకోవడం, ఆహారం మరియు రవాణా ఏర్పాట్లు మొత్తం అన్నింటినీ వారే స్వయంగా చూసుకునేవారు. తరచూ అభ్యాసీలను వేదికపై పిలిచి వారి ప్రసంగాలను విని తరువాత తాను మాట్లాడుతూ సరైన విధానంతో మాట్లాడడాన్ని నేర్పేవారు. వారు ఓపెన్ మిషన్‌లకు ఆధ్వర్యం వహించేవారు. పట్టణ పెద్దలను ఆహ్వానించి వారి ప్రశ్నలకు సమాధానాలనిచ్చేవారు. 1994లో ప్రశిక్షకుల సమావేశాన్ని ఏర్పాటుచేసి దానికి తానే అధ్యక్షత వహించారు.



అభ్యాసీలను మరియు ఆధ్యాత్మికత యొక్క యదార్థ అభిలాషకులకు వారి జీవితం గుండా ఆయన దివ్యకాంతిని వ్యాపింపచేయుటకై కాంతిని చూపు కాంతికేంద్రం వంటిది ఈ కేంద్రం.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.